ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -48 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 30 మే 2025




# విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా

## రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యం

### కడప మహానాడులో చంద్రబాబు ఉద్వేగ పూరిత ప్రసంగం





**కడప, మే 29 (రిపబ్లిక్ న్యూస్):** విధ్వంసానికి గురైన రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఒక్కో ఇటుక పేరుస్తూ పునర్నిర్మాణానికి అంకితమై పనిచేస్తున్నామని తెలుగుదేశం అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా అంటూ వ్యాఖ్యానించారు. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం పాటుపడుతున్నానని అన్నారు.

మిగతా 2లో

- ఒక్కో ఇటుక పేరుస్తూ వస్తున్నాం
- సంపద సృష్టించడమే తెలుగుదేశం పార్టీ విధానం
- గొడ్డలిపోటు రాజకీయాలకు టిడిపి దూరం
- కష్టాలు చూసి బెదిరలేదు.. సవాళ్లకు పారిపోలేదు.
- ఉగ్రవాదులనే కాదు..ఆర్థిక ఉగ్రవాదులను తరిమి కొట్టాల్సిందే
- రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోపిడీ
- డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజు
- ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు
- కలసికట్టుగా సాగితే వైకాపా మటుమాయం తప్పదు



## బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు

- ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు
- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత



2లో

## ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు...

### మోదీ కాలం చెల్లిన రూపాయి: రేవంత్ రెడ్డి

**ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదు**

**దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టాంటూ ఆగ్రహం**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్ధాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిగతాది 2లో...

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి



2లో

**: మంత్రి నాదెండ్ల**

**జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ**

**కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన**

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్



7లో

## తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

**పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం**

**పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం**

**సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం**

**మే 29 (రిపబ్లిక్ న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన మిగతాది 2లో...



## మీ రెడ్ బుక్ బెదిరింపులు భయపడేది లేదు

**రాష్ట్రానికి ఏం చేశారో చెప్పండి చూద్దాం -టిడిపికి గడికోట్ శ్రీకాంత్ సవాల్**



2లో

# విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా



(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు కడప మహానాడు ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు అని హెచ్చరించారు. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదని చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని చంద్రబాబు అన్నారు. కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు- చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం అని వివరించారు. ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. జన సముద్రంతో కడప నిండిపోయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంచి చేస్తే ప్రజలు అండగా ఉంటారని కడప ప్రజలు నిరూపించారు.. ఉదయం నుంచి అన్ని దారులు కడప వైపే చూస్తున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జరిగిన మొదటి మహానాడు సూపర్ హిట్ అయింది.. కడప గడపలో మార్పు వస్తుందని ఆనాడే చెప్పాను.. అహంకారంతో విర్రవీగే వారికి కడప జిల్లా ప్రజలు బుద్ధి చెప్పారు.. 2029లో పదికి పది సీట్లు సాధించడానికి మీరు సిద్ధమా.. సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.. రాయలసీమలో వైసీపీకి ఏడు సీట్లు- వస్తే, కూటమికి అధిక సీట్లు- వచ్చాయి.. ఓడిపోయిన పార్టీ ఇప్పటికీ అర్థం చేసుకోలేదు అర్థం చేసుకోదు కూడా.. ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికి పుట్టిన పార్టీ టీడీపీ.. ప్రపంచంలోనే ఒక కేస్ స్టడీ వైసీపీ అని చంద్రబాబు మండిపడ్డారు. ఇక, ఎన్నికల్లో గెలుపులు ఓటములు కొత్త కాదు.. కార్యకర్తలే నా బలం బలగం అని సీఎం చంద్రబాబు అన్నారు. జనసేన, బీజేపీతో కలిసి కూటమి ఏర్పాటు- చేసాం.. దాని ప్రభావం అంతా ఇంతా కాదు.. 83 మంది ఎమ్మెల్యేలకు 30 వేల మెజార్టీ వచ్చింది అన్నారు. ముగ్గురికి 90 వేల పైన మెజార్టీ వచ్చింది.. గొడ్డలి పోటుమన రాజకీయం కాదు.. ప్రతి క్షణం కష్టపడి పని చేయడం మన విధానం.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేశాం.. ఎస్సీలకు సామాజిక న్యాయం చేసింది.. ఇక, టీడీపీకి వెన్నెముక బీసీలు.. బీసీలకు నేను సామాజికంగా ఆర్థికంగా పెద్దపీట వేస్తాను అన్నారు. రూ. 47,756 కోట్లు కేటాయించాం.. ఎస్సీ, ఎస్టీలకు రుఫ్టాప్ సోలార్ ఏర్పాటుకు ఉచితంగా డబ్బులు ఇస్తాం.. బీసీలకు మూడు కిలోవాట్ల వరకు 98,000 సబ్సిడీ ఇస్తాం అని హామీ ఇచ్చారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేపడతాం అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసింది టీడీపీ.. కూటమి ప్రభుత్వం రాకుండా ఉండి ఉంటే మీ భూములు గోవిందా అయ్యేవి.. ఇక, రాబోయే మహానాడు నాటికి భూ సమస్యలు లేకుండా చూస్తానని చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో 10 నిమిషాల్లో టెర్రరిస్టుల స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే, డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమైపోయింది.. ఎవరైనా సరే గంజాయి, డ్రగ్స్ అమ్మితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. మా ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి అన్నారు. ఇక, పోలవరం రాష్ట్రానికే ఒక వరం.. కేంద్రానికి చెప్పి పోలవరాన్ని ఒక గాడిన పెట్టాం.. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం.. గత పాలనలో మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని లేకుండా చేశారు అని సీఎం చంద్రబాబు ఆరోపించారు.

# బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు

## కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత



హైదరాబాద్,మే29(ఆర్ఎన్ఎ):?

కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది.

గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని

అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

: మంత్రి నాదెండ్ల

### జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ

**మే 29 (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు.ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు...

(మొదటి పేజీ తరువాయి)

దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, వెన్నెముక, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. "భారత్ వైపు కన్నెత్తి చూస్తే కనుగుడ్లు పీకేస్తామని చైనాను ఇందిరాగాంధీ హెచ్చరించారు. నాడు యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా ఇందిరా గాంధీ లొంగలేదు. అలాంటి యుద్ధతంత్రాన్ని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు" అని అన్నారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలంటే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకోవాలని తాము మోదీకి సూచించామని తెలిపారు. 1971 యుద్ధంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఓడించిందని గుర్తుచేశారు."మేం నిర్వహించిన ఈ యాత్ర ఎన్నికలు, ఓట్ల కోసం కాదు. సైనికుల ఆత్మస్థైర్యం, దేశ ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమంటే అది చేతకాదు కానీ, కాంగ్రెస్‌ను విమర్శిస్తారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధానికి హితవు పలికారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ప్రధాని మోదీ కాలం చెల్లిన రూపాయి అని వ్యాఖ్యానించారు.ఈ జై హింద్ యాత్ర బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడించినా, 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, ఆ తర్వాత తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రజల ముందుకొచ్చానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు.సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సిక్కింను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. "సిక్కింను కేవలం భారతదేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి ఒక హరిత ఆదర్శ రాష్ట్రంగా (గ్రీన్ మోడల్ స్టేట్) అభివృద్ధి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.వికసిత్ భారత్ నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు బలమైన మూలస్తంభాలపై ఇది రూపుదిద్దుకుంటోందని ప్రధాని వివరించారు. సిక్కిం రైతులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇది రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మీ రెడ్ బుక్ బెదిరింపులు భయపడేది లేదు

కడప, **మే 29 (రిపబ్లిక్ న్యూస్)::** చంద్రబాబు పదహారేళ్ళ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ తెచ్చారా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ హయంలోనే ఫ్యాక్షన్ క్రియేట్ చేశారు.. రాయలసీమలో వైఎస్ఆర్ ఫ్యాక్షన్ అరికట్టేందుకు కొత్త నేతలను తీసుకు వచ్చారు.. మీ దుష్ట శక్తుల సాయంతో జగన్ ను ఓడించినంత మాత్రాన మీరు సాధించింది ఏమీ లేదన్నారు. ప్రజలకు మంచి చేయటం అంటే వైఎస్సార్, ఎన్టీఆర్ లాంటి నేతలు గుర్తుకు రావాలి.. కడపలో మహానాడు అనగానే జిల్లాకు ఉన్న పేరును కూడా మార్చిన చంద్రబాబు.. మీకు బుద్ధి చెప్పే రోజు వస్తుంది.. మీరు కడపలో సక్సెస్ అవ్వాలంటే మీరు ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే అవుతారు.. మీ హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేయటం తప్ప మీరు చేసేదేమీ లేదు.. జగన్ ప్రజానాయకుడు.. ఆయన ఎక్కడకు వెళ్ళినా తండోపతండాలుగా జనం వస్తారు.. ఫైనల్ గా కడప మహానాడు ఫెయిల్.. మీ రెడ్ బుక్ చూసి ఎవరూ భయపడటం లేదు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. కడప నేతలు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.. కడప జిల్లా సహా రాష్ట్రానికి ఎవరి హయాంలో మంచి జరిగిందో ఆలోచన చేయాలి అన్నారు. వ్యవసాయం దండగ అని పుస్తకంలో రాసుకున్నది ఎవరు.. పోలవరాన్ని ఈ దశకు తెచ్చిందెవరు.. శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు నిలుపుకునే ఆలోచన చేయరు.. ఏపీలో జలయజ్ఞం కింద వైఎస్సార్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారో అందరికీ తెలుసు.. ఈ ఏడాదిలో ఎన్ని రాజకీయ హత్యలు జరిగాయని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, మేలు చేయాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబే వైసీపీ వాళ్లకు పనులు చేయొద్దు టీ-డీపీ వాళ్ళకే పనులు చేయాలని పిలుపు ఇచ్చారు అని గడికొట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వైసీపీ వాళ్లను ఆఫీస్ కి రావొద్దంటారా.. వైసీపీ వాళ్లంటే ఏమనుకుంటారు.. ఇవాళ నరేంద్ర మోడీని పొగుడుతున్న చంద్రబాబు ఐదేళ్ల క్రితం ఆయనను ఎలా తిట్టారో అందరూ చూశారు.. అంత ధైర్యం ఉంటే ఒంటరిగా పోటీ- చేయటానికి ఎందుకు భయపడ్డారు అని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబును పొగిడినట్లు- ఏఐ వీడియోలు తయారు చేయించి చూపిస్తున్నారు.. అదే ఎన్టీఆర్ చనిపోయే ముందు చంద్రబాబు గురించి మాట్లాడిన మాటలు కూడా వేయాలి కదా అన్నారు. మీరు రాష్ట్రానికి ఏ ప్రాంతానికి మేలు చేశారు.. మీ పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకం గురించి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇక, మాట్లాడితే నేను హైదరాబాద్ నిర్మించా అంటారు.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైసీపీ నేత గడికొట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి.. వైసీపీ కోవర్టులు టీడీపీలోకి వెళ్ళి హత్యలు చేస్తున్నారు అంటున్నారు.. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా..అని ప్రశ్నించారు.

# మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే
# ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తాం

**కర్నూలు ప్రతినిధి మే 29(రిపబ్లిక్ న్యూస్)**
మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ హెచ్చరించారు. ఈరోజు గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ డిఈ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఆ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులకు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.
అనేక సంవత్సరాలు నుండి తాగునీటితో ఇబ్బంది



పడుతున్న గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయడం ద్వారా మా సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది అని, శాసనసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఓట్లు వేశారని తెలియచేశారు.ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తవుతున్న ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఉల్చాల గ్రామంలో పది రోజులు 20 రోజులు నెల రోజుల కొకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయకపోతే గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ సుపరిండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా దగ్గరికి వచ్చిన డిఈ అమల ఏఈ రంగస్వామి గార్లు ఈరోజు సాయంత్రం లోగా చిన్న చిన్న సమస్యలు పరిష్కారం చేసి రేపటిలోగా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ గ్రామ కార్యదర్శి హరి కిషన్ రెడ్డి గ్రామ నాయకులు అంజి,రాము రఘువరన్ విశ్వనాథ్ గోవర్ధన్ హరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

**కర్నూలు నగర పాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



**కర్నూలు ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్):** యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు అన్నారు. గురువారం ఖానా-ఖజానా వద్ద స్ట్రీట్ యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి,కోచ్లు అక్షర, మునిస్వామి,జిల్లా యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.



## కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా హైమావతి

**కర్నూలు ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బి హైమావతిని నియమించడమైనది. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ బొగ్గుల హైమావతిని కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించడమైనది. హైమావతికి మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష , అనంత రత్నం మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నన్ను మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినందుకు అధిష్టానం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేయుచున్నానని, చాలా గౌరవంగా ఉన్నదనీ కావున పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, మహిళా కాంగ్రెస్ ఏ లలితమ్మ, సి స్వప్న ఎస్ సలోమి, సి మాణిక్యమ్మ, రాజేశ్వరి, మల్లికా దివ్య తదితరులు పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామం నుండి కడపలో జరుగుతున్న మహానాడు
## భారీ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

**పాములపాడు మే 29 రిపబ్లిక్ న్యూస్:-**



పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామము నుండి కడపలో జరుగుతున్న మహానాడు భారీ బహిరంగ సభ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల ఉత్తర్వుల మేరకుటిడిపి మండల నాయకులు ఖమ్మం మోహన్ గౌడ్, లెనిన్ బాబు, మల్లేష్ నాయుడు, ఈశ్వర్, సోమ నాయక్, అబ్రహం, నరసింహుడు, ఇశ్రాయేలు, కృష్ణ, ఖాజా,వెంకటేశ్వర్లు, జనార్ధన్ నాయక్, చిరంజీవి నాయక్, రాము రాజు, నాగరాజు, మద్దయ్య, గోపాలయ్య, సాకలి వెంకటసుబ్బయ్య, చంద్ర గౌడ్, తదితరు నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది.

## విజయవంతంగా ముగిసిన సిల్వర్ సెట్-2025-26

**కర్నూలు ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్)**



క్లస్టర్ యూనివర్సిటీ కర్నూలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు నిర్వహించిన సిల్వర్ సెట్ విజయవంతంగా ముగిసినది. మొత్తం 7 పరీక్ష కేంద్రాలలో 90% విద్యార్థులు పరీక్షలు రాశారు. కర్నూల్ లోని జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో, ఎమ్మిగనూరు లోని సెంట్ జాయింట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొత్తం 94% విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. కర్నూల్ లోని ఎమ్మిగనూరులలోని పరీక్ష కేంద్రాలను క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్. కట్టా వెంకటేశ్వర్లు, డీన్ ఇన్చార్జ్ అకాడమిక్ డాక్టర్ మొహమ్మద్ వాయిజ్ సందర్శించి పరీక్ష నిర్వహణ సమర్థవంతంగా జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవడం జరిగినది.రిజిస్ట్రార్ క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు.

## ప్రపంచ యోగ దినము పోటీలు

**కుప్పం మే,29(రిపబ్లిక్ న్యూస్)**



కుప్పం మండలం చందం గ్రామపంచాయతీ సచివాలయ పరిధిలో ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా సచివాలయం నందు పిల్లలకు యోగ ఆంధ్ర యోగ కాంపిటీషన్ నిర్వహించబడినది యోగా అన్నది మానవాళికి ఎంతగానో ఉపయోగం పడుతుంది ప్రతి ఒక్కరూ యోగ ద్వారా ఆరోగ్యం మరింత బాగుంటుందని యోగ మాస్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ యోగ నిర్వకులు గణేష్ మాస్టర్ చే యోగ కాంపిటేషన్ నిర్వహించబడినది చందం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు యోగ గురు గణేష్ చిన్న పిల్లలు చిన్న తనం నుండి యోగ నేర్చుకోవాలని చాలా మంచిదని కూడ తెలియజేశారు.

# జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా









**కర్నూలు ప్రతినిధి మే 29(రిపబ్లిక్ న్యూస్)**
జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడిఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు..సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు.అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

**ప్రజాశక్తి విలేఖరి అరిగెల శ్రీనివాసరావును పరామర్శించిన జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు పి.మీరాహుస్సేన్ ఖాన్,పలువురు జర్నలిస్ట్ నాయకులు, నిత్యావసర సరుకులు,బియ్యం,కూరగాయలు అందజేత.అండగా ఉంటామని హామీ..**

**రూ.50వేలు అర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు.**

**యన్ టి ఆర్ జిల్లా ప్రతినిధి, మే 29(రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు ప్రజాశక్తి విలేఖరి అరిగెల శ్రీనివాసరావు ఆరోగ్యం బాగా లేకపోవడంతో విజయవాడ ఆసుపత్రిలో చికిత్సపొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాసరావును ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ ,ఎపిడబ్లుజేఎఫ్ నాయకులు ఆకుల వెంకట నారయణ,ఏ శ్రీనివాసరావు, ఖుద్దుస్ తదితరులు పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు శ్రీనివాసరావుకు బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు అందజేశారు.శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని వాట్సన్ గ్రూప్ ద్వారా తెలుసుకున్న మంగళగిరి మాజీ ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి చలించిపోయి .ప్రజాశక్తి విలేఖరిగా పని చేస్తున్న శ్రీనివాసరావు బ్రెయిన్



స్ట్రోక్ వచ్చి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తన దృష్టికి రాగానే క్షణాల్లో తనకు వచ్చే పెన్షన్ 40వేల రూపాయలతో పాటు మరో 10వేల రూపాయలు కలిపి మొత్తం 50వేలు విలేఖరి శ్రీనివాసరావు ఫోన్ పే ద్వారా పంపించారని ..కష్టాల్లో ఉన్న విలేఖరిని అదుకున్న మంగళగిరి మాజీ ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి గారికి,శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, పలువురు జర్నలిస్టు సంఘ నాయకులు,శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు..ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టు లకు చేయూత అదిస్తున్న మంగళగిరి ఎంఎల్ఏ శ్రీ ఆళ్ళ రామకృష్ణారెడ్డి గారికి ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు మీరాహుస్సేన్ ఖాన్,ఎపిడబ్లుజేఎఫ్ నాయకులు ఆకుల వెంకట నారాయణ,పలువురు జర్నలిస్టులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
శ్రీనివాసరావు కు రూ.50వేలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆళ్ళ కష్టాల్లో ఉన్న జర్నలిస్టు లను అదుకోవడం తో మసున్న మహారాజు ఆళ్ళ అని పలువురు ప్రశంసిస్తున్నారు.ఈ సందర్భంగా మీరాహుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాల్సిందే

**లేనిపక్షంలో రైతులతో త్వరలో చిత్తూరు కలెక్టరేట్ ముట్టడి -బహుజన సేన**

**రెవెన్యూ అధికారులు ఎదుట కుప్పం విమానాశ్రయ నిర్వాసితుల ఆగ్రహం**

**బలవంతపు భూసేకరణకు ప్రయత్నిస్తే ఆత్మహత్య చేసుకుంటామని... హెచ్చరిక**

**కుప్పం 29,మే(రిపబ్లిక్ న్యూస్)**
శాంతిపురం-రామకుప్పం మండలాల సరిహద్దులో ట్రైటిల్ సిల్క్ పరిశ్రమ కోసం 1995లో 175 ఎకరాలు తీసుకున్నారు. మళ్ళీ ఇదే ప్రాంతంలో 2005 లో 1045 ఎకరాలు తీసుకున్నారు,ఈ భూముల్లో ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పెట్టలేదు,మళ్ళీ ఎయిర్పోర్ట్ పెడుతూ ఇంకో 1400 ఎకరాలు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారు,మేం బతికుంటే భూములను వదులుకొం ముందుగా మా ప్రాణాలు తీసేయండి, తరువాత మా భూములు తీసుకోండి అంటూ ప్రతిపాదిత కుప్పం విమానాశ్రయం నిర్వాసితుల రైతులు స్పష్టం చేశారు. కుప్పంలో విమానాశ్రయం కోసం భూములు సేకరణ పై చర్చలకు కుప్పం ప్రాంతీయ అభివృద్ధి మండల (కాడ) ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్డిఓ గారు వస్తున్నారని తెలిసి రైతులు శాంతిపురం మండలంలోని దండీకుప్పం అమ్మవారిపేట మధ్య ఉన్న పొలాల్లోకి చేరాకున్నారు, అక్కడికి వచ్చిన తహసిల్దార్ ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. నలుగురు రైతులు పురుగుల మందులు డబ్బులతో వచ్చి భూమి ఇవ్వలని బలవంతం చేస్తే తల కొంత తాగి చేస్తామని హెచ్చరించారు....బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే దానికి ముందుగానే తమకు సమాధులు కట్టాల్సి వస్తుందని రైతులు తెలియాచెప్పారు. ఈ నేపథ్యంలో బహుజన సేన స్థానిక నాయకులు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ రైతుల పక్షాన ముందుండి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప,జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పం శివకుమార్, శాంతిపురం మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు, అధ్యక్షులు గురుమూర్తి,దండి కుప్పం గ్రామ అధ్యక్షులు తిప్పన్న,మరియు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం 30 మే 2025

# రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీవ్ర స్టాంపుల కొరత




**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ మే 29 :** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అఫిడవిట్ లు తనఖాలు,, అగ్రిమెంట్లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ లకు వినియోగించే నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వినియోగదారులు కార్యాలయాలకు వెళితే లేవని రూ.50, రూ.100 స్టాంప్ పేపర్లు రావడంలేదని కార్యాల సిబ్బంది సమాధానం ఇస్తున్నారు. రూ.10,రూ.20 స్టాంప్ పేపర్ లను తీసుకోవాలంటూ సలహా ఇస్తున్నారు.బ్యాంకు రుణాలకు దరఖాస్తు చేసుకున్నప్పుడు నాన్ జ్యుడీషియల్ స్టాంపులు అవసరం. ఉంటుంది. బ్యాంకుల అధికారులు ఇచ్చిన ఫారాల మీద ఈ స్టాంపులు అతికించి ఇస్తేనే రుణాలు మంజూరు చేస్తారు రాంనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నాన్ జుడిషియల్ స్టాంపులు కొలత తీవ్రంగా ఉంది. నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరతను అధికమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నగరంలోని రాంనగర్ సబ్ రిజిస్ట్రార్ లో స్టాంపులు లేకపోతే ఇతర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి తీసుకురావాల్సి వస్తోంది. కానీ అనంతపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు వాటి పరిచర్యలు చేపట్టలేదు. రూ.10 , రూ.20, రూ.50 స్టాంపుల సైతం కొరత. రూ.100 స్టాంపులు అందుబాటులో లేని కారణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ వీటి పై దృష్టి పెట్టినప్పటికీ స్టాక్ రాలేదని కార్యాలయ వర్గాలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఎక్కువ స్టాక్ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి స్టాంపులను సర్దుబాటు చేయాలని అని ప్రజలు కోరుతున్నారు..

# ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాల పరిశీలన

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కలెక్టరేట్ మే 29 :** అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్, అహుడ వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం నగరంలోని కొవ్వూరు నగర్ లో కో ఆపరేటివ్ సొసైటి స్థలం, కోర్టు రోడ్ లో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ స్థలం, గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జి ని ఆనుకొని ఉన్న ఏడు ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలమును, కోర్టు రోడ్డు మొదటి లోని ఎన్ హెచ్-42 బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

# అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కలెక్టరేట్ మే 29 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

# ఆపరేషన్ సింధూర్ హీరోలకు సెల్యూట్

### - రాయల సీమ జోన్ కన్వీనర్లు



**రిపబ్లిక్ న్యూస్ , అనంతపురం అర్బన్ మే 29 :** ఆపరేషన్ సింధూర్ హీరోలకు సెల్యూట్ అని రాయల సీమ జోన్ కన్వీనర్లు రామ్మోహన్, నీలాంబరం,అన్నారు.ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొని తిరిగి స్వగ్రామం చేరుకున్న జవాన్ ను బహుజన డెమొక్రటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సన్మానించారు.గురువారం ప్రజాశక్తి నగర్ లో సాయంత్రం 5.30 లకు నీలాంబరం స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది..ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఇండియా పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో మన దేశ సైనికులు ఎంతో ధైర్య సహాసాలతో పాల్గొన్నారు. అందులో భాగంగానే కర్నూలు జిల్లా ఆదోని మండలం మొలగవెల్లి కృష్ణ ఈ యుద్ధంలో పాల్గొని దేశానికి సేవలు అందించారు. దేశ సేవలు అందించిన దానికి గాను బహుజన డెమొక్రటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కృష్ణ ని శాలువాతో సన్మానించారు దేశ సేవ చేసే వారికి డెమొక్రటిక్ సొసైటీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, నీలాంబరం, రామాంజనేయులు, ప్రసన్న కుమారి, సుశీలమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కోసం విత్తనాలు,ఎరువులు సిద్ధంగా ఉంచాలి

### క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్ చెల్లింపులు -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**రిపబ్లిక్ న్యూస్ ,అనంతపురం కలెక్టరేట్ మే 29 :**



ఖరీఫ్ - 2025 సీజన్ కోసం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖరీఫ్ సన్నద్ధతపై జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం అవసరమైన విత్తనాల కేటాయింపును మండలాల వారీగా చేపట్టాలన్నారు. ఆయా మండలాలకు సరిపడే విత్తనం అందుబాటులో ఉంచాలని, తక్కువ విత్తనం వస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుసెనగను కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సక్రమంగా పంపిణీ జరగాలన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎరువులను పంపిణీ చేయాలని, పంపిణీ అయ్యాక తక్కువ వస్తే మరో దఫా అడగాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని వంద శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లిస్తే ఎలాంటి దుర్వినియోగం జరగదన్నారు. విత్తన శుద్ధిని వేగవంతం చేయాలని, విత్తన శుద్ధి కేంద్రాలపై సూపర్ విజన్ పెట్టాలని ఆదేశించారు. విత్తన పంపిణీపై రోజు మానిటర్ చేయాలన్నారు. అన్నిచోట్ల విత్తనాలను సిద్ధంగా ఉంచేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆదేశాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. తాను ఎవరికీ తెలియకుండా గ్రౌండ్ రియాలిటీ కోసం తనిఖీలకు వస్తున్నామని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏం ఆదేశాలు వచ్చాయి దానిని సక్రమంగా అమలు చేయాలని, ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో జరుగుతోందా తనిఖీ చేసేందుకు తాము వెళుతున్నామన్నారు. తాను వ్యవసాయ కార్యాలయాలకు వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు వారు బాగా పని చేస్తే 25 శాతం పని చేసినట్లని, కిందిస్థాయి అధికారులి, సిబ్బందితో కూడా పని చేయించాలన్నారు. మండల అధికారులు గ్రామస్థాయి అధికారులు ఎలా పనిచేస్తున్నారో చూడాలన్నారు. సైలెంట్ గా వచ్చి రియాలిటీ చెక్ చేస్తామని, మరుసటి రోజు దానికి సరిపడా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు వచ్చిన చోటికి వెళ్తామన్నారు. అధికారులు నిబంధనలు ఫాలో కావాలని, ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను చక్కగా పరిష్కారం చేయాలని చెప్పామని, క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయాలన్నారు. బాగా చేసిన అధికారులను సన్మానం చేస్తామని, ప్రశంసలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేల విద్యార్థులకు భవిష్యత్తు ప్రసాదించిన ఘనత ఆర్డిటిదే

### ఎఫ్ సి ఆర్ ఏ నిధులు నిలుపుదల ప్రభుత్వ కక్షే - మంత్రి నారా లోకేష్ కి ఆర్డిటి సమస్య కనబడలేదేమో ?

### కూటమి ప్రభుత్వం ఆర్డిటి మీద కక్ష విరమించుకోవాలి -సేవ్ ఆర్డిటి దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం అర్బన్ మే :**



జిల్లా కేంద్రంలోనీ తన క్యాంపు కార్యాలయంలో ఆర్డిటి సంస్థ పరిరక్షణకై సేవ్ ఆర్డిటి-సేవ్ అనంతపురం దీక్ష చేపట్టిన వై సి పి మాజి ఎంపీ తలారి రంగయ్యని వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విద్యార్థి నాయకులతో కలసి ఎంపీ తలారి రంగయ్య కు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎనలేని సేవలు చేశారన్నారు. దళిత,గిరిజన,బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాలలో అభివృద్ధిచేశారన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాలలోని పేదల కోసం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కోసం కార్పొరేట్ కాలేజీలలో విద్యాభ్యాసం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వేలాది మంది విద్యార్థులను విద్యార్థినీలను చదివించిన ఘనత ఒక్క ఆర్డిటి సంస్థకే దక్కుతుందన్నారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడంతో కొన్ని సంవత్సరాలుగా పేదలకు సంజీవినిలా ఉన్న ఆర్ డి టి సంస్థ సేవలు నిలుపుదల కావడంతో ఎంతోమంది పేదలు, విద్యార్థులు నష్టపోతారని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నదని విద్యార్థి నాయకులు వాపోయారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డిటి సేవలు కోసం ఎంపీ తలారి రంగయ్య పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి జూన్ 4 నుంచి 19 వరకు 16 రోజుల పాటు నిర్విరామంగా గోంచి తాండ నుంచి ప్రారంభమై అన్ని మండల కేంద్రాలలో. పార్టీలకతీతంగా చేస్తున్న పాదయాత్రయని ఈ పాదయాత్రలో మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమకారులు,విద్యార్థి, యువజన నాయకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆర్డిటికి నిధులను ఆపిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వంకి బుద్ధి వచ్చేలా ఈ ఉద్యమం సాగాలని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఉమ్మడి జిల్లాల జీవనాడిలా ఉన్నటువంటి ఆర్డిటికీ ఇవ్వాల్సిన అనుమతులు ఇచ్చేవరకు ఉద్యమాల బాట తప్పదని తలారి రంగయ్య గ తెలిసారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, కార్యదర్శులు అశోక్,గంగ శివుడు యాదవ్ నగర కార్యదర్శులు ఫయాజ్,రఫీ రాహుల్ రెడ్డి, కార్తీక్, మహమ్మద్ భాష ఇంటలెక్చువల్ విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి తనీషా జడ్పీటీసీ గుగ్గిళ్ళ నాగరాజు దాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సింగపూర్ టేకూరి.నాగేశ్వరావు ఆధ్వర్యంలో కడప మహానాడు కార్యక్రమంలో పాల్గొని, ఎన్టీఆర్ ట్రస్టుకి రక్తదానం చేసిన టిడిపి కార్యకర్తలు





**పాములపాడు మే 29 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామ టిడిపి సీనియర్ నాయకులు %ట% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టికూరి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కడపలో జరిగిన మహానాడు-2025 కార్యక్రమంలో పాల్గొని, ఎన్టీఆర్ ట్రస్టుకు రక్తదానం చేసి, పార్టీకి అభిమానం,గొప్ప సేవా గుణము చాటడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ప్రోత్సాహంతో ఆయన అభిమాన కార్యకర్తలు ఎన్టీఆర్ ట్రస్టుకి రక్తదానం చేయడం జరిగింది. అన్ని దానాలలో కెళ్ళ, మనిషికి ప్రాణం పోసే రక్త దానం గొప్పదని, ఇలాంటి గొప్ప పని చేసిన మా యువ సేన రాజేష్, ప్రసాద్,రమేష్,దాసరి శ్రీకాంత్,చిన్న హుస్సనయ్య,కార్యకర్తలను వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అభినందించడం జరిగింది. రక్తదానం చేసిన వారికి అందరికీ ఎన్టీఆర్ ట్రస్టు నుండి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు యువ సేన పాములపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### పాములపాడులో నెమలి చిన్న వెంకటరెడ్డి

# సిపిఎం పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు.

**పాములపాడు మే 29 రిపబ్లిక్ న్యూస్:-**



మండల కేంద్రమైన పాములపాడులో నెమలి చిన్న వెంకటరెడ్డి సిపిఎం పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు రిబ్బన్ కటింగ్ చేసి, శిలాఫలకం తెర లాగి ప్రారంభించడం జరిగింది. అనంతరం భవనం పై భాగంలో బత్తిని సుదర్శనం -బ్రదర్స్ మీటింగ్ హాల్ ను కర్నూలు మాజీ ఎమ్మెల్యే - సిపిఎం పార్టీ కేంద్ర మాజీ సభ్యుడు ఎం.ఏ.గఫూర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన కార్యాలయం ముందు సిపిఎం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బి.రామేశ్వరరావు లాగి, ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ.గఫూర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, బి.రామేశ్వరరావు, టి.వెంకటేశ్వరరావు, ఏ.రణధీర్, బాలయ్య లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల గురించి, విధానాల గురించి జరిగింది. ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్న నల్ల చట్టాలను తీసుకొస్తున్న బిజెపి, దానికి కొమ్ముకాస్తున్న పార్టీలను ప్రజా ఓటు హక్కు ద్వారా భూస్థాపితం చేయాలని, లేకపోతే మనిషి మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. కమ్యూనిస్టులు స్వాతంత్రం ముందు నుండి ఇప్పటి దాకా ప్రజల పక్షాన నిలబడి ధైర్యంగా రాజకీయ నాయకుల దోపిడీలకు, దౌర్జన్యాలకు, నియంతల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి అన్ని హక్కులను సాధిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు పోరాటం చేసి, ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు. యువత పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీలలో చేరి ప్రజల కొరకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి డప్పు.వెంకటేశ్వర్లు బృందం పాడిన పాటలు అందరినీ అలరించాయి. పాములపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు స్థలదాతలకు, కార్యాలయం నిర్మాణానికి విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మేకల.రాజు, ఎస్సార్. రమణ, రంగస్వామి, సామేలు, వెంకటేశ్వర్లు, మహిళ నాయకురాలు రవణమ్మ, చంద్రశేఖర్, ఇస్కాల మేకల.జాన్ బాబు, సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ కరెస్పాండెంట్ ఆర్ఎస్సార్.గోపాల్, నాయకులు నాయిని.మధు, రుద్రవరం సర్పంచ్ వి.రామస్వామి, బానకచర్ల ఉపసర్పంచ్ నరసింహులు గౌడ్, లింగాల పి.అంబయ్య, వి.రామకృష్ణుడు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూమి రికార్డులు తారుమారు చేసి

## ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

**నందిగామ మే 29( రిపబ్లిక్ న్యూస్) :**
పరిటాల గ్రామం %-% సర్వే నం. 280, 280/2 భూములకు సంబంధించిన రికార్డుల తారుమారు, 1 బి గల్లంతు, విచారణాధికారి నివేదిక ఆధారంగా సంబంధిత ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పై అధికారులకు పరిటాల రైతులు కోరుతున్నారు. పరిటాల గ్రామంలోని సర్వే నంబర్ల 280 మరియు 280/2 కు సంబంధించిన రికార్డులను మాయం చేసి గుట్టు చప్పుడు కాకుండా అదే రికార్డులో రైతుల పేర్లు తొలగించి సెల్ఫోన్ టవర్ ఉన్నట్టుగా అధికారులు చూపించడం దారుణం అన్నారురెవెన్యూ శాఖలో ఇంత అవకతవకలు జరుగుతున్న నిమ్మకనీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం ఈ భూమి రికార్డులు మాయం అవుతున్న విషయంలో విచారణధికారిని ఏర్పాటుచేసిన కూడా పై అధికారులు పట్టించుకోకపోవడంతో ఫలితం శూన్యమైనట్లు తోటి అధికారులే గుసగుసలాడుతున్నారు

ఈ రికార్డులు చేర్పులు మార్పులు విషయం పై అధికారులు నోటీసులో ఉన్నప్పటికీ తెలిసి తెలియనట్లు మరియు పిల్లి పాలు తాగుతున్న కళ్ళు లేని గుడ్డి వారి వలె వ్యవహరిస్తున్నారని తోటి ఉద్యోగస్తులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో అధికారులు ప్రవర్తిస్తున్నారు అన్నారు

విచారణ నివేదికలో భూ రికార్డుల తారుమారు స్పష్టంగా నిర్ధారించబడింది, అలాగే 1 బి రికార్డు గల్లంతయినట్లు పక్క ఆధారాలు ఉన్నప్పటికీ తప్పు చేసిన అధికారిని చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు.

తప్పు చేసిన ఉద్యోగులపై ఎటువంటి శాఖపరమైన చట్టా పరమైన చర్యలు పై అధికారులు తీసుకోకపోవడం ఇలా ఎన్ని తప్పులు అయినా చేయవచ్చు అని తోటి ఉద్యోగులును ప్రోత్సహించడమే అన్నారు

అక్రమ భూ రికార్డు మార్పులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వా లన్నారు

ఇప్పటికైనా వాస్తవాలు పరిశీలించి రైతులకు న్యాయం చేసి రికార్డుల్లో తొలగించిన వాళ్ల పేర్లు మరలా నమోదు చేయాలని పరిటాల గ్రామ ప్రజలు కోరుతున్నారు రికార్డు పోగొట్టిన గత ఉద్యోగులపై 2022 అప్పట్లో పని చేసిన తహసీల్దార్ కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పై అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరించి కంప్లైంట్ ను కూడా నీరుకార్చి నట్లు ఆరోపిస్తున్నారు

కలెక్టరేట్ కార్యాలయంలో ఫైళ్లను జాప్యం చేసిన లేదా చర్యలు అడ్డుకున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పరిటాల గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

అధికారులు సమగ్ర విచారణ చేసి క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు రికార్డుల్లో 1 బి అడంగల్ లో తొలగించిన వాళ్ళ పేర్లు మరల రికార్డుల్లో మరియు 1 బి అడంగులు లో నమోదు చేయాలని పరిటాల గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

# అతిథి గృహాలు నిబంధనలు పాటించాలి



**నందిగామ , మే 29,( రిపబ్లిక్ న్యూస్) :** స్వర్ణాంధ్ర 2047 విజన్ కు అనుగుణంగా హొటళ్లు, లాడ్జిలు, హోమ్ స్టే మరియు ధర్మ సత్రాలలో నిర్వహణ ఉండాలని నందిగామ ఆర్డీవో కె బాలకృష్ణ యజమానులకు స్పష్టం చేశారు. గ్రీన్ లీఫ్ రేటింగ్ స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంతో ఆతిథ్య రంగం కూడా కీలకంగా ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న కాలంలో హొటళ్లు, లాడ్జిలు, హోమ్ స్టేలు మరియు ధర్మ సత్రాలలో నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో డివిజన్లోని సదరు యజమానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో సురక్షితమైన పారిశుద్ధ్య సౌకర్యాల నిర్వహణ కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఆహార నాణ్యత, తాగునీరు, వృదానీరు, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నిషేదం తదితర అంశాలపై వివరించారు. ఆర్ డబ్ల్యూఎస్ డీఈ నందిగామ మరియు జగ్గయ్యపేట, నందిగామ డివిజన్ లోగల mpdo లు పాల్గొన్నారు.



## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద

**శ్రీశైలం ప్రాజెక్ట్ :: ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 86,379 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం ఈ సీజన్లో మొదటి సారి గా .శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 86,379 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.70 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 39.1450 టీఎంసీలుగా ఉంది.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి...

# విద్యుత్ వైర్లు మాయం...

**నందిగామ ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం మోగులూరు గ్రామ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11కే వైర్లను మాయం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు... కిలో మీటర్ మేరా విద్యుత్ స్తంభాలకు ఉన్న వైర్లను కట్ చేసి ఎత్తుకెళ్లిన దుండగులు... విద్యుత్ వైర్లు మాయం వెనుక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది... అర్థ రాత్రి వేళ విద్యుత్ స్తంభాలు నుండి కిలో మీటర్ వరకు వైర్లు మాయం చేస్తే... రాత్రి పూట రక్షణ కవచంగా ఉండాల్సిన పోలీస్ యంత్రాంగం, బాధ్యతగా ఉండాల్సిన విద్యుత్ యంత్రాంగం నిద్ర పోతుందని... గుసగుసలాడుకుంటున్నారు ఆయా గ్రామాల ప్రజలు ...



## మండల లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్) నుండి రేపటి లోగా

# సరుకులు రేషన్ దుకాణాలకు పంపించాలి- జిల్లా కలెక్టర్

**యన్ టి ఆర్ జిల్లా, మే 29,(రిపబ్లిక్ న్యూస్):**
మండల లెవల్ స్టాక్ పాయింట్ నుండి (ఎంఎల్ఎస్) నుండి రేపటిలోగా నిత్యావసర సరుకుల పంపిణీ పూర్తి చేసి రేషన్ దుకాణాల నుండి సరుకుల పంపిణీ చేసేందుకు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.

జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పున:ప్రారంభం నేపథ్యంలో గురువారం విజయవాడ రూరల్ గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సరుకుల లోడిరగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములో ఉన్న నిత్యవసర సరుకులను పరిశీలించి, ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకు సరుకుల పంపిణీ, రవాణా ఛార్జీలు, హమాలీలకు చెల్లింపులు తదితర వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, మైలవరం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు, విసన్నపేట, ఎంఎల్ఎస్ పాయింట్ల పరిధిలో 957 రేషన్ దుకాణాల ద్వారా సుమారు 8,929 టన్నుల బియ్యాన్ని, సుమారు 260 టన్నుల పంచదార కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా పారదర్శకంగా కార్డు దారులకు నిత్యావసర సరుకుల పంపిణీని పున:ప్రారంభించిందన్నారు. ఇప్పటికే రేషన్ దుకాణాల డీలర్లు, అసోసియేషన్ ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పంపిణీకి చర్యలు తీసుకునేలా ఆదేశించామన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్దులకు ఇంటి వద్ద రేషన్ సరుకులు పంపణీకి చర్యలు తీసుకున్నామన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుండి రేషన్ దుకాణాలకు సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డిఆర్వో ఎం. లక్ష్మీనరసింహం సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఆదాయపన్ను శాఖ నియమ నిబంధనలు వెబ్సైట్ ద్వారా తెలుసుకోవాలి

**సహకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పనిసరి**

**ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య -మాన్యువల్ కు అవకాశం లేదు పాత పద్ధతికి స్వస్తి పలకండి**

**ఏలూరుజిల్లా ప్రతినిధి మే 29( రిపబ్లిక్ న్యూస్?)**
స్థానిక డిసియంయస్ గ్రాండు కన్వెన్షన్ హల్లో జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ సంఘాలకు ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పని సరిపై,జిల్లా కోపరేటివ్ కార్యదర్శులు,పర్సన్ ఇన్చార్జిలతో ఒక్కరోజు అవగాహన సదస్సును ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు మాట్లాడుతూ సహాకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు క్రమం తప్పకుండా రిటన్లు దాఖలు చేసి సహకరించాలని అన్నారు. ఏలూరు జిల్లాలో 158 కో-పరేటివ్ సహకార సంఘాలలో 155 సంఘాలు పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ అగుట శుభపరిణామం అన్నారు. మిగతా మూడు కో-పరేటివ్ సహకార సంఘాలు కూడా కంప్యూటరీకరణ చెయ్యాలని సూచించారు.ఆదాయపన్ను శాఖ లాగిన్ ద్వారానే ఆదాయ పన్ను రిటన్లు దాఖలు చెయ్యాలని,మాన్యువల్ కు అవకాశం లేదని పాత పద్ధతులకు స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు.కో-పరేటివ్ సహకార సంఘాలు కేంద్ర, రాష్ట్ర






ప్రభుత్వాలు రాయితీలు పొందాలి అంటే ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు చేసి ఏటువంటి పెండింగులు, బకాయిలు లేకుండా చూసుకోవాలని ఆయా కో-అపరేటివ్ సహకార సంఘాలుదే బాధ్యత అన్నారు.ఆదాయపన్ను శాఖ నియమనిబంధనలను వెబ్సైట్ ద్వారా తెలుసుకోవాలని,సహకార సంఘాలు మంచి ఆడిటరును నియమించుకోవాలని సూచించారు.ఆదాయపన్ను శాఖ నుండి నోటీసులు వస్తే వెనువెంటనే ఆడిటరును సంప్రదించాలని అశ్రద్ధ చేస్తే ఎన్నో ఇబ్బందులు కలుగు తాయని ఆదాయపన్ను శాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భుక్య అన్నారు.జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి కో-అపరేటివ్ సహాకార సంఘాలు ఆదాయపన్ను రిటన్లు దాఖలు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆడిటరు సంప్రదించి ఆదాయపన్ను శాఖ లాగిన్ ద్వారా రిటన్లు దాఖలు చెయ్యాలని,ఆదాయపన్ను నోటీసులు జారీ చేయకముందే రిటన్లు దాఖలుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు, ఏలూరు ఆదాయపన్ను శాఖ అధికారి షేక్ అబ్దుల్ ఖయాం, డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి.త్రినాథ్,ఆడిటరు ఆర్.రాధాకృష్ణ,జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంఘాల కార్యదర్శులు,పర్సన్ ఇన్ చార్జిలు,తదితరులు పాల్గొన్నారు.



# యాగంటిలో డిప్యూటీ కలెక్టర్ పూజలు

**బనగానపల్లె,**
**మే 29 రిపబ్లిక్ న్యూస్**



బనగానపల్లె మండలంలో కొలువై ఉన్న యాగంటి ఉమామహేశ్వరస్వామిని డిప్యూటీ కలెక్టర్ మరియు శ్రీశైలం ఈవో ఏ శ్రీనివాసరావు దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ దంపతులను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## హత్యయత్నం కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాలు శిక్ష విధించిన జిల్లా కోర్టు

**అవుకు మే 29 రిపబ్లిక్ న్యూస్**



గత తొమ్మిది సంవత్సరాల క్రితం కంచర్ల లక్ష్మీదేవి వైఫ్ ఆఫ్ నెమలయ్య ఇంటి ముందు ముద్దాయి కుమారుడు మల విసర్జన చేయడంతో కంచర్ల లక్ష్మీదేవి తన ఇంటి ముందు ఎందుకు మలవిసర్జన చేశారని అడగడంతో ముద్దాయి కట్టెల వెంకటేశ్వర్లు తమపై 02.05.2016 లో కత్తితో ఆమెపై దాడి చేశాడు ఈ విషయంపై కంచర్ల లక్ష్మీదేవి అవుకు పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్లపై ఫిర్యాదు చేయడంతో పోలీసులుకేసు నమోదు చేసుకొని చాగచిఖ్యంగా విచారణ దర్యాప్తు చేసి ముద్దాయిని సాక్షదారాలతో సహా నంద్యాల జిల్లా కోర్ట్ నందు హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ %ం%. లక్ష్మీనారాయణ మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించగా విచారణ అనంతరం గౌరవ నంద్యాల ప్రిన్సిపల్ అసిస్టెంట్ పోర్ట్ జడ్జి %ూ%.తంగమన్నీ నేరం రుజువు కావడంతో ముద్దాయికి మూడు సంవత్సరాలు కారాగార శిక్ష 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా నిరంతర పర్యవేక్షణలో మరియు డోన్ డిఎస్పి శ్రీనివాసులు సూచనలతో అత్యాయత్నం కేసులో దర్యాప్తులో సాక్ష్యాలు కోర్ట్ నందు హాజరు పరచడంలోనూ కృషిచేసిన పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా నేరం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా సాంకేతికత తో దర్యాప్తు చేసి శిక్ష పడేలా చేయాలని పోలీసులకు జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా సూచించారు

## భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నకు 25 వేలు విరాళం



**కర్నూలు, ప్రతినిధి మే 29(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులోని ఏ. పి.ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణం లో ఉన్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం కర్నూలు జిల్లా సి. బెళగల్ మండలం, పోలకల్ గ్రామ నివాసి సోమేశ్వర ఫర్టిలైజర్స్ యజమాని కె. పాండురంగడు రూ. 25,000 నగదును గురువారం విరాళంగా కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కే. రంగస్వామి, కోశాధికారి కే. సి. నాగన్న మరియు జిల్లా ప్రచార కార్యదర్శి బి. సి. తిరుపాల్, కె. ప్రేమ్ చంద్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కే.రంగస్వామి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మరియు విద్యార్థుల హాస్టల్ నిర్మాణమునకు దాతలు ముందుకు వచ్చి విరాళాలను ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**- జగిత్యాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా**

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 29 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా కేంద్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పరుస్తానని, జగిత్యాల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో ఏడవ మరియు ఎనిమిదవ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు మల్లమ్మ- తిరుమలయ్య, రేణుక- మొగిలి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, డిఈ నాగేశ్వర్, ఏఈ అనిల్, మెప్మా ఏవో శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో టిఫిన్ సెంటర్ సీజ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 29( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా లో గల ఓ టిఫిన్ సెంటర్ ను ఫుడ్ ఇన్ స్పెక్టర్ అనూష సీజ్ చేశారు. మంగళవారం సాయంత్రం హోటల్లో టిఫిన్ చేసిన కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. వారికి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఫుడ్ పాయిజన్‌తోనే అస్వస్థతకు గురైనట్లు తేలడంతో బాధితులు ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గురువారం ఫుడ్ ఇన్స్పెక్టర్ హోటల్ లో తనిఖీ చేయగా, కుళ్లిన ఆహార పదార్థాలు లభించడంతో హోటల్ ను సీజ్ చేశారు. హోటల్ నుంచి శాంపిల్స్ సేకరించిన అధికారులు ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు.

# ప్రముఖ డాక్టర్ జయప్రసాద్ ను సన్మానించిన కురువ సంఘం ప్రతినిధులు





**వికారాబాద్ జిల్లా 29 మే (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్ ను తాండూరు కురువ సంఘం ప్రతినిధులు సన్మానించి సత్కరించారు. ఇటీవల డాక్టర్ జయప్రసాద్ ఉత్తమ వైద్య సేవలను గుర్తించి తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ వైద్య సేవకుడిగా డాక్టర్ జయప్రద కు హెల్త్ అవార్డును రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగాఅందుకున్నారు.దింతో తాండూరు కురువ సంఘం ప్రతినిధులు సంఘం గౌరవ అధ్యక్షులు న్యాయవాది గోపాల్ ,ఉపాధ్యక్షులు పూజారి పాండు, యాలాల మండల గౌరవ అధ్యక్షులు రాఘవపురం వెంకటయ్య, తాండూరు మండలం గౌరవ అధ్యక్షులు నర్సింలు, ఆంజనేయులు ,డాక్టర్ జయ ప్రసాద్ ని ఈ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ..వైద్య వృత్తిలో అహర్నిశలు పేద బడుగు బలహీన వర్గాల కోసం సేవలు అందిస్తున్న వ్యక్తి డాక్టర్ జయప్రసాద్ అని కొనియాడారు. సమాజము లో అనేక సేవలు అందించి,మరిన్ని సేవా కార్యక్రమాలను వైద్య వృత్తిలో అందించాలని , ఇంకా ఎన్నో ఉన్నతమైన అవార్డులను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు

# మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

**- జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలి.**

**- మున్నూరు కాపు సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 29( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమనీ, కావున తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చోటు కల్పించాలని జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన విభాగం అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లిలో గురువారం జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గతంలోని అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయనీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని శేర్ నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఏఎంసీ డైరెక్టర్ సంగు గంగాధర్, జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు బూరుగు గంగారెడ్డి పటేల్, బొడ్ల రాజేందర్, జెట్టి రూపేశ్ రాజు పటేల్, బొడ్ల రాహుల్, వొల్లాడపు లింబాద్రి, ఎశమేని గణేష్, కలాల రవి, వంగ రాజు, పుప్పాల రాజేందర్ పటేల్, బెజ్జంకి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

# మే-31న జరిగే ఛలో సిద్దేశ్వరం

**కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని**

**పోస్టర్లను విడుదల చేసిన సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ డి.నాగన్న**

**పాములపాడు మే 29 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఈనెల-31న జరిగే చలో సిద్దేశ్వరం కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %ఁ% సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, వాల్మీకి సంఘం తాలూకా అధ్యక్షుడు బి.స్వాములు, బీసీ సంఘం నాయకులు జి.సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు- ఎస్.షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు- తిరుపతయ్య, వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షుడు పి.అంబయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు వి. రామకృష్ణుడు, సోషల్ మీడియా ప్రతినిధి డక్కా.శ్రీకాంత్, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ మణిరాజు, బేతి.పుల్లయ్య తదితరులతో కలిసి పోస్టులను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు %ఁ% సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పెద్ద గోతి పడినా,అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా,అలగనూరు రిజర్వాయర్ తెగిపోయినా,గోరుకల్లు రిజర్వాయర్ కట్టలు కుంగిపోయినా,తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రత లేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటి వరకు పాలకులలో ఏ మాత్రం చలనం లేదని తీవ్రంగా విమర్శించారు.ఈనెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా




చిద్రమైపోయినాయనీ, ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మాణం అయిన తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కింద హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టు భూమిలో కేవలం 1,30,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేటికీ నీరు లభిస్తుండడం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులు పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు.గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేసిన పాలకులు నిర్మాణాలను ఎందుకు కొనసాగించడం లేదని అయన ప్రశ్నించారు. హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అంశాలపై పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితమైనారే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు.రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, అనంతపూర్ లో ఏఐఐఎంఎస్, గుంతకల్లు రైల్వే తదితర అంశాల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టిసీమ ద్వారా ఆదా అయిన కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వకపోగా రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టు దాటి సముద్రంపాలవుతున్నా %90 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రంలో పారబోస్తూ%ొ% రాయలసీమలో హక్కులు ఉన్న ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు భూములకు చివరి తడికి నీరు అందించక ఎండిపోయే పరిస్థితులతో తల్లడిల్లిపోతున్న రైతులు, రాయలసీమ పంట పొలాలు బీడు భూములుగా మారడంతో, రైతులు, పొట్ట కూటి కోసం వలస బాట పట్టిన రైతు కూలీల దీనస్థితి పాలకులకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు.రాయలసీమలో 1500 కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి 10 లక్షల ఎకరాలలో సంవత్సరానికి 10,000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన చేసే అవకాశం ఉన్నప్పటికీ రాయలసీమకు నిధులు విడుదల చేయకుండా ప్రతిపాదనలతో కాలం గడుపుతూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని నిప్పులు రాయలసీమలో కార్యాలయాల ఏర్పాటు అటుంచి, ఉన్న కార్యాలయాలను కూడా ఎత్తుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కీలకమైన కృష్ణానది యాజమాన్య బోర్డు కూడా అమరావతిలో ఏర్పాటు చేసుకుంటూ

%లక్ష కోట్ల రూపాయల నిధులను అమరావతిలో ఖర్చు పెడుతూ,దాన్ని ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూ అభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలన్నీ ఆ ప్రాంతం వారికి కలగ చేస్తూ%ొ% రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లేకుండా చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.రాయలసీమను మభ్యపరిచే దిశగా "గోదావరి - భానకచర్ల" ను చేపట్టడమే కాకుండా, పదకొండేళ్ళ నుంచి ప్రత్యేక ప్యాకేజి నిధులను అడగకుండా మౌనంగా వున్న పాలకులు ఆ నిధులను "గోదావరి - భానకచర్ల" అనుసంధానానికి మళ్లించే దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారని అన్నారు.ఇంకా ఎన్నేళ్లు మౌనంగా ఉందామనీ వెనకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకుల వైఖరిని ప్రశ్నించేలాగా ప్రజలందరూ చైతన్యవంతులవ్వాలని అన్నారు.

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

**ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు**

**నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు**

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి**

హైదరాబాద్, **మే 29 (రిపబ్లిక్ న్యూస్):**హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

# యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

**చెన్నైలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు**

చెన్నై, **మే 29 (రిపబ్లిక్ న్యూస్):**యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. చెన్నై విమానాశ్రయంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే సన్నీ యాదవ్ బైక్‌పై పాకిస్థాన్ వెళ్లి వచ్చాడు. దీంతో పాకిస్థాన్ పర్యటనకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పాకిస్థాన్‌లో ఎవరితోనైనా సంబంధాలు కలిగి ఉన్నాడా? ఎలాంటి గూఢచర్యం చేశాడన్న విషయాలపై ఆరా తీస్తున్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన జ్యోతి మల్హోత్రాతో సహా పలువురిని జాతీయ దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి మల్హోత్రా.. పాకిస్థాన్ అధికారులతో చాలా క్లోజ్‌గా తిరిగింది. పాకిస్థాన్ ఐఎస్ఐతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు-గా గుర్తించారు. ఇక జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన యూట్యూబ్‌లో పాకిస్థాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు ఉన్నాయి. ఆమె పాకిస్థాన్‌కు మూడు సార్లు వెళ్లి వచ్చింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడికి ముందు కూడా జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు వెళ్లినట్లు-గా గుర్తించినట్లు- సమాచారం. పహల్గామ్‌కు సంబంధించిన వీడియోలను జ్యోతి మల్హోత్రా.. పాక్ అధికారులకు చేరవేసినట్లు- అనుమానించారు. ప్రస్తుతం ఆమె హర్యానా జైల్లో ఉంది. 9 రోజుల పాటు- ఆమెను దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మందిని హతమార్చారు. అనంతరం భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలు నిలిపేసింది. పాక్ వీసాలను రద్దు చేసింది. అటారీ సరిహద్దును మూసేసింది. అనంతరం మే 7న భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి.

# ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ'

## తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం

**గద్దర్ అవార్డులను ప్రకటించిన జయసుధ, దిల్ రాజు... ఉత్తమ నటుడు అల్లు అర్జున్!**

**14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సినీ పురస్కారాలు**

**జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు వివరాల వెల్లడి**

**2024 ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' ఎంపిక**

**'పుష్ప 2' చిత్రానికిగానూ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి పురస్కారం**

**ఎన్టీఆర్, రఘుపతి వెంకయ్య వంటి ప్రముఖుల పేర్లతో ప్రత్యేక అవార్డులు**






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.




### 2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు:

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
రెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్
మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్

ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన %-% 'నిజమే నే చెబుతున్నా' పాటకు)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్ (పుష్ప 2 %-% 'సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే' పాటకు)
ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)
ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక
ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

## రవితేజ 'మాస్ జాతర' రిలీజ్ డేట్ ఫిక్స్



మాస్ మహారాజా రవితేజ, భాను భోగవరపు కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. దీంతో అభిమానులు వినాయక చవితి పండక్కి థియేటర్స్ లో మాస్ జాతరే అంటున్నారు. ఇక, ఈ మూవీలో రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. కాగా, 'ధమాకా' తర్వాత రవితేజకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు తీవ్రంగా నిరాశపరిచాయి. దీంతో 'మాస్ జాతర' ద్వారా రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు.

## క్రేజీ ప్రాజెక్ట్ దక్కించుకున్న డ్రాగన్ బ్యూటీ

ఈ ఏడాది ఆరంభంలో 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్రాగన్ సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో కయాదు లోహర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. అంతకు ముందు తెలుగులో అల్లూరి అనే సినిమాలో నటించిన ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు. కానీ డ్రాగన్ సినిమాతో తెలుగులోనూ ఈమెకు మంచి పాపులారిటీ దక్కడం మాత్రమే కాకుండా టాలీవుడ్ నుంచి పిలుపు అందింది అనే వార్తలు వస్తున్నాయి. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే ఆ తెలుగు సినిమాలు ఏంటి అనే విషయంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం తమిళ్‌లో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తాజాగా మలయాళ సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ఐయామ్ గేమ్ అనే సినిమాలో కయాదుకు ఛాన్స్ దక్కిందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా దుల్కర్ సల్మాన్‌కి అన్ని భాషల్లోనూ అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఈయన చేసిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే దుల్కర్ సల్మాన్ మలయాళంలో సినిమా చేస్తూ ఉన్నా కూడా తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అలాంటి క్రేజీ స్టార్ సినిమాలో కయాదు నటించడం వల్ల కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ప్రస్తుతం కయాదు చేస్తున్న సినిమాల్లో అన్నింటి కంటే దుల్కర్‌తో చేయబోతున్న సినిమా ఆమెకు స్టార్‌డం తెచ్చి పెడుతుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. డ్రాగన్ సినిమాతో వచ్చిన పాపులారిటీని సద్వినియోగం చేసుకుంటూ ఉన్న కయాదు లోహర్ తక్కువ సమయంలోనే పాపులర్ స్టార్స్ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుంది. ముందు ముందు కూడా కయాదు లోహర్ సూపర్ హిట్ సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.





పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' గురించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో నటుడు నారా రోహిత్ కాబోయే భార్య శిరీష నటిస్తున్నారన్న వార్త కొంతకాలంగా ప్రచారంలో ఉండగా, ఇప్పుడు ఈ విషయాన్ని నారా రోహిత్ స్వయంగా ధ్రువీకరించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్‌తో కలిసి నటించిన 'భైరవం' సినిమా ప్రచార కార్యక్రమాల్లో నారా రోహిత్ చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సాయి ధరమ్ తేజ్‌తో కలిసి చిత్ర బృందం ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా 'ఓజీ' సినిమా గురించి ఏదైనా తాజా సమాచారం

## 'ఓజీ'లో నారా రోహిత్ కాబోయే భార్య

పంచుకోవాలని సాయి ధరమ్ తేజ్ కోరగా, దీనికి సమాధానంగా నారా రోహిత్ "'ఓజీ'లో నాకు కాబోయే భార్య శిరీష నటించింది. ఈ సినిమాలో తనకు ఒక కీలకమైన పాత్ర పోషించే అవకాశం దక్కింది" అని తెలిపారు. ఈ ప్రకటనతో శిరీష 'ఓజీ'లో నటిస్తున్నారన్న వార్తలకు అధికారిక ముద్ర పడినట్లయింది. ఇన్ని రోజులు ఈ విషయాన్ని ఎందుకు చెప్పలేదంటూ మంచు మనోజ్ నారా రోహిత్‌ను సరదాగా ఆటపట్టించాడు. 'ఓజీ' సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ముగింపు దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని ఒక శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.

## 'హరిహర వీరమల్లు'కు పవన్ డబ్బింగ్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం హరిహర వీరమల్లు. వచ్చే నెల 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా పవన్ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్‌ను పూర్తి చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. తన బిజీ షెడ్యూల్‌లోనూ రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలు పెట్టి నాలుగు గంటల్లోనే పూర్తి చేసినట్లు వెల్లడించారు. డబ్బింగ్‌కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "పవర్ స్టార్మ్‌కి సిద్ధంగా ఉండండి. జూన్ 12న సినిమా థియేటర్లలో కలుద్దాం" అంటూ రాసుకొచ్చారు. ఇక, ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తెరకెక్కించనుండగా.. ఫస్ట్ పార్ట్ 'హరిహర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో జూన్ 12న విడుదలవుతుంది. పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటించగా.. అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్‌రావు ఈ మూవీని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందించారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననంస పాటలతో పాటు బుధవారం విడుదలైన 'తార తార నా కళ్లు.. వెన్నెల పూత నా ఒళ్లు' శ్రోతులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# నంద్యాలలో రెవెన్యూ శాఖ అధికారుల థియేటర్ల తనిఖీ




**నంద్యాల మే 29 (రిపబ్లిక్ న్యూస్) :**
పట్టణంలోని థియేటర్లను రెవెన్యూ శాఖ అధికారులు తనిఖీనిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలకు మేరకు థియేటర్లలో ప్రజలకు కల్పిస్తున్న సదుపాయాలు వసతులను నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్ తాసిల్దార్ ప్రియదర్శిని అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ థియేటర్ ను ఉంచాలని తినుబండారాల ధరలను పరిశీలించారు వాటి నాణ్యతను స్వయంగా తిని చూశారు అనంతరం వారు మాట్లాడుతూ థియేటర్ యాజమాన్యం



థియేటర్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పియాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా థియేటర్లకు సంబంధించిన లైసెన్స్ లు కాలపరిమితిని కూడా పరిశీలించడం జరిగింది.



అందరు థియేటర్లకు కూడా అన్నివిధాలుగా అన్నీ విదాలుగా ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు

# మే 31 ఛలో సిద్దేశ్వరం

## రాయలసీమ సాగునీటి హక్కల సాధనే లక్ష్యంగా ప్రజా బహిరంగ సభ - వేలాదిగా ప్రజలు తరలి రావాలి- బొజ్జా

**నంద్యాల మే 29 (రిపబ్లిక్ న్యూస్) :**
శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పెద్ద గోతి పడినా %ొ% అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా.. అలుగునూర్ రిజర్వాయర్ తెగిపోయినా గోరుకల్లు రిజర్వాయర్ కట్టలు కుంగిపోయినా..తుంగభద్ర ప్రాజెక్టుల గేట్లకు భద్రత లేకున్నా వాటి పటిష్ట భద్రతకై నేటి వరకు పాలకులలో ఏ మాత్రం చలనం లేదని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగసభ నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా పేర్కొన్నారు

రాయలసీమలోని అనేక ప్రాజెక్టుల ప్రధాన కాలువల, ఉపకాలువల, పంట కాలువల, డిస్ట్రిబ్యూటరీల రూపురేఖలే లేకుండా చిద్రమైపోయినాయనీ,

ప్రపంచ వారసత్వం సాగునీటి ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరు ఎంతవరకు ఇస్తారో భరోసా ఇచ్చే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మాణం అయిన తుంగభద్ర ఎగువ కాలువ, తుంగభద్ర దిగువ కాలువల కింద హక్కుగా ఉన్న 4,36,000 ఎకరాల ఆయకట్టు భూమిలో కేవలం 1,30,000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నేటికీ నీరు లభిస్తుండడం రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.నాలుగు దశాబ్దాల కింద నిర్మాణం మొదలైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులు పాలకుల నిర్లక్ష్యం వలన ఇంకా మూడు దశాబ్దాలైనా పూర్తి అయ్యే పరిస్థితులు లేకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమలోని అనేక చెరువుల తూముల, అలుగుల, కట్టల అధోగతి పాలైనా వాటి మరమ్మత్తులకు నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు.గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి



కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేసిన పాలకులు నిర్మాణాలను ఎందుకు కొనసాగించడం లేదని అయన ప్రశ్నించారు.హామీలు ఇచ్చిన సిద్దేశ్వరం అలుగు, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అంశాలపై పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితమైనారే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాలకు ఉన్న ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, అనంతపూర్ లో ఏఐఐఎంఎస్ గుంతకల్లు రైల్వే తదితర అంశాల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టిసీమ ద్వారా ఆదా అయిన కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వకపోగా... రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టు దాటి సముద్రంపాలవుతున్నా%90 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రంలో పారబోస్తూ%ొ% రాయలసీమలో హక్కులు ఉన్న ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు భూములకు చివరి తడికి నీరు అందించక ఎండిపోయే పరిస్థితులతో తల్లడిల్లిపోతున్న రైతులు, రాయలసీమ పంట పొలాలు బీడు భూములుగా మారడంతో, రైతులు, పొట్ట కూటి కోసం వలస బాట పట్టిన రైతు కూలీల దీనస్థితి పాలకులకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు.రాయలసీమలో 1500 కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి 10 లక్షల ఎకరాలలో సంవత్సరానికి 10,000 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన చేసే అవకాశం ఉన్నప్పటికీ రాయలసీమకు నిధులు విడుదల చేయకుండా ప్రతిపాదనలతో కాలం గడుపుతూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.రాయలసీమలో కార్యాలయాల ఏర్పాటు అటుంచి, ఉన్న కార్యాలయాలను కూడా ఎత్తుకుపోతున్నా %ొకీలకమైన కృష్ణానది యాజమాన్య బోర్డు కూడా అమరావతిలో ఏర్పాటు చేసుకుంటూ లక్ష కోట్ల రూపాయల నిధులను అమరావతిలో ఖర్చు పెడుతూ... దాన్ని ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూ .... అభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి అవకాశాలన్నీ ఆ ప్రాంతం వారికి కలగ చేస్తూ%ొ% రాయలసీమ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లేకుండా చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.రాయలసీమను మభ్యపరిచే దిశగా “గోదావరి - బనకచర్ల” ను చేపట్టడమే కాకుండా, పదకొండేళ్ళ నుంచి ప్రత్యేక ప్యాకేజి నిధులను అడగకుండా మౌనంగా వున్న పాలకులు ఆ నిధులను “గోదావరి - బనకచర్ల” అనుసంధానానికి మళ్లించే దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారని అన్నారు.ఇంకా ఎన్నేళ్లు మౌనంగా ఉందామనీ వెనకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం పట్ల పాలకుల వైఖరిని ప్రశ్నించేలాగా ప్రజలందరూ చైతన్యవంతులవ్వాలని అన్నారు.

రాయలసీమ ప్రగతి చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి తెద్దాం%ప్రతి గడప నుంచి సిద్దేశ్వరానికి కదులుదాం ... వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధన ఉద్యమంలో భాగస్వామ్యులవుదాం ..మే 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై ప్రజలు వేలాదిగా తరలిరావాలని బొజ్జా ప్రజలకు పిలుపునిచ్చారు.

# శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఘనంగా స్వర్ణరథోత్సవం





**శ్రీశైలం:ప్రతినిధి మే 29 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్ధం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం వారు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించి అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. వర్షం కారణంగా గ్రామోత్సవం రద్దు చేయడం జరిగింది భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు,గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు,భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు స్వర్ణరథంలో ఆసీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని అధికారులు తెలియజేశారు.

# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.62.17 లక్షలు




**మహానంది, మే 29, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.62,17,845 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 61 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.61,59,832 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.26,683, గోసంరక్షణ ద్వారా రూ.31,330 వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు.

## టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు గా మరలా ఎన్నికైన
# నారా చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమూరి ఆనంద్ సూర్య .**

**కడప మే 29 (రిపబ్లిక్ న్యూస్) :**
దేవుని గడప కడప లో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు గా మరలా ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలుపుతూ, మొదటి రోజు అనగా నిన్నటి రోజున బ్రాహ్మణ సంక్షేమానికి అనేక తీర్మానాలు చేసినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర బ్రాహ్మణ సామాజిక వర్గం తరపున ధన్యవాదాలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బ్రహ్మశ్రీ వేమూరి ఆనంద్ సూర్య .అనంతరం దేవుని గడప లోని క్షేత్రపాలక హనుమ దేవాలయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ నందిరాజు, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాధుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి

## -జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి, మే 29, రిపబ్లిక్ న్యూస్:-**
వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని



కలెక్టర్ రైతులకు వివరించారు.అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పీటిసి, జెడ్పీటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com